6.3.1998 శుక్రవారం 20 పేజీలు సంపుటి: 70 సంచిక: 10 విడిప్రతి రూ. 2.00లు Phone: 327354 Regd. No. HNL 18

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి




జెంట్స్ రెడీమేడ్స్ - రియాన్స్
షర్ట్స్ ట్రౌజర్స్ బ్లేజర్స్ సూట్స్ టైస్
సూటింగ్స్, షర్టింగ్స్, శారీస్,
డ్రెస్ మెటీరియల్స్
ఉదయాంజలి
VIMAL ఓన్లీ విమల్
మిల్స్ షోరూం
ట్రంకురోడ్, నెల్లూరు, ఫోన్: 320257


## రిగ్గింగే రక్షించింది!

పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ చావు తప్పి కన్ను లొట్టబోయినట్లు బయటపడింది. కేవలం 12 స్థానాలలో ఆ పార్టీ అభ్యర్థులు గెల్చారు. మిత్ర పక్షాలతో సిపిఐకి రెండు, జనతాదళ్‌కు ఒకటి దక్కాయి. కాంగ్రెస్ 22, బిజెపి 4, ఎంఐఎం ఒకటి గెల్చు

**''ఎన్టీఆర్ అయివుంటే రెండు సీట్లు సైతం గగనమై వుండేవి''**

కొన్నాయి. తమకు 30 స్థానాలు గ్యారంటీగా లభిస్తాయని భావించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు; కేవలం 12తో సరిపెట్టుకో వలసి రావడం ఆయనకు పెద్ద నిరాశే. ఇది ఆయన కోణం నుంచి చూస్తే కల్గే అభిప్రాయం. అయితే రాజకీయ పరిశీలకుల కోణం నుంచి చూస్తే మాత్రం పరిస్థితి అందుకు భిన్నం. ఆయన ఐదు లేదా ఆరు స్థానాలకు పరిమితం కావలసిన వాడు, పన్నెండు సాధించడం గొప్ప విషయమని భావిస్తున్నారు.



రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారం నాటి వాతావరణం తెలుగుదేశం వ్యతిరేకతతో నిండి వుండింది. రైతుల ఆత్మహత్యలు, అధిక ధరలు, మద్య నిషేధం తొలగింపు, సబ్సిడీ బియ్యం రేటు పెంపు వంటి అంశాలన్నీ ప్రభుత్వం పట్ల ప్రజలలో అయిష్టతను, ద్వేషాన్ని పెంచాయి. ఇంకొక ప్రక్క సోనియా గాంధీ ప్రభావం కాంగ్రెస్‌కు పునరుజ్జీవనం కల్పించింది. ఆ పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు దాదాపుగా

తొరవ 14వ పేజీలో

## వెన్నుపోట్లు అలవాటే!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ రాజకీయాలలో నిర్వహించబోయే పాత్ర ఏమిటన్నది పెద్ద ప్రశ్నార్థకమై పోయింది. గత రెండేళ్లుగా ఢిల్లీలో చంద్రబాబుకు పెద్ద ప్రాధాన్యత వుండింది. యునైటెడ్ ఫ్రంట్ నిర్వహణలో, నిర్ణయాలలో చాలా కీలక పాత్ర వహించేవాడు. ఇద్దరు ప్రధాన మంత్రుల ఎంపికలోనూ ఆయన ప్రమేయం అపారం! బిజెపి ప్రభుత్వం ఏర్పడకుండా, ఫ్రంట్ భాగస్వాము లెవరూ వారి పక్షం వెళ్లకుండా నిలువరించడంలో చంద్రబాబు చేసిన కృషి అనుపమానం. ఫ్రంట్‌కు సంబంధించి చిన్న సమస్య తలెత్తినా ఢిల్లీకి పరుగెత్తిపోయి, రోజుల తరబడి తిష్టవేసి కలకలం సృష్టించేవాడు; కల్లోలం రేపేవాడు. ప్రధానమంత్రే స్వయంగా వచ్చి, ఆంధ్రాభవన్‌లో తన గదిలో కూర్చుని మంతనాలాడవలసిన పరిస్థితి కల్గించేవాడు.

పద్దెనిమిది నెలల ఆ భోగానికి ఆ రాజకీయ

**''మామకే టోపీ పెట్టిన వాడికి ఫ్రంట్ ఒక లెక్కా?''**

యోగానికి అప్పుడే తెరపడి పోయింది! పార్లమెంట్ ఎన్నికలలో ఫ్రంట్ నామ మాత్రావశిష్టం కావడం; తన తెలుగుదేశం పార్టీ సైతం పన్నెండు సీట్లతో అప్రధానమై పోవడం చంద్రబాబు వూహించని పరిణామం. ఇన్నినాళ్లు తనకు దేశ రాజకీయాలలో విలువను, గౌరవాన్ని సంతరించి పెట్టిన యునైటెడ్

తొరవ 14వ పేజీలో

## నెల్లూరుకే ఘనత తెచ్చారు!



విశాఖపట్నం నియోజక వర్గం లోక్‌సభ సభ్యుడుగా శ్రీ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి అనూహిత మెజారిటీతో, అద్భుత విజయం సాధించారు. ఆయనకు సమీప తెలుగుదేశం అభ్యర్థి కంటే 61వేల 517 అధికంగాఓట్లు లభించాయి.

చరిత్ర సృష్టించడ మంటారే - అటువంటి ఘనమైన గెలుపు ఇది. విశాఖపట్నంలో గత యాభై ఏళ్లలో ఎప్పుడూ ఒకే వ్యక్తి రెండు సార్లు లోక్‌సభ సభ్యుడుగా ఎన్నిక కాలేదు. ఎప్పుడు, ఎంతెంతటి హేమా హేమీలు రెండవ సారి పోటీ చేసిన ఓడిపోవడం సాంప్రదాయం ఈ స్థానంలో! రెండు పర్యాయాలు గెల్చిన ఘనత ఇప్పుడు తిక్కవరపు సుబ్బరామరెడ్డికి దక్కింది. పైపెచ్చు గతంలో కంటే అధిక ఓట్లు, అధిక

**చరిత్రలో సుస్థిరం సుబ్బరామ రెడ్డి సాధించిన విజయం**

మెజారిటీ తెచ్చుకున్నా రాయన.

విశాఖలో ఈసారి ఎన్నిక ఎంతటి హోరాహోరీగా జరిగిందో వర్ణించడం సాధ్యం కాదు. తెలుగుదేశం తరఫున ఆనంద గజపతిరాజు పోటీ చేశారు. రెండు వందలేళ్లపాటు విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాజవంశం ప్రతినిధి ఆయన. రాజులంటే - మన వెంకటగిరి రాజుల వలె కాదు. రాజరికం పోయినా ఇప్పటికీ ప్రజల నుంచి రాచమర్యాదలు అందుకొనే స్థాయి వారిది. పల్లెల్లో ఈనాటికీ రాజ కుటుంబీకులంటే ఎదురు చెప్పలేని భయభక్తులు వున్నాయి. అటువంటి మత్త గజం ఒక ప్రక్కన వుంటే - మరొక ప్రక్క బిజెపి అభ్యర్థి డి.వి. సుబ్బారావు అంతే స్థాయిలో ప్రతిఘటన ఇచ్చాడు. ఆయన

తొరవ 14వ పేజీలో



## ఢిల్లీ దర్బారులో సముచిత స్థానం

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి రాజకీయ జీవితంలో ఒక నూతనాధ్యాయం ప్రారంభమైంది. మొట్ట మొదటసారిగా ఎన్నికైన ప్రజా ప్రతినిధినిగా లోక్‌సభలో అడుగు పెడ్తున్నా రాయన. జనార్ధనరెడ్డికి పార్లమెంట్ కొత్త కాదు; 1972లోనే రాజ్యసభ సభ్యుడుగా ఎంపికైనారు. లోక్‌సభకు వెళ్లడం మాత్రం ఇదే ప్రథమం.

బాపట్ల పార్లమెంటరీ నియోజక వర్గంలో 40412 ఓట్ల మెజారిటీలో విజయం సాధించారు. జనార్ధన రెడ్డి నెల్లూరు, తిరుపతి స్థానాలు రిజర్వుడు కావడం, ఒంగోలు మాగుంట కుటుంబ పర్సనల్ అసెట్‌గా మారిపోవడంతో, బాపట్ల వరకు వెళ్లవలసి వచ్చింది. కొత్త ప్రదేశం కొత్త మనుషులు, కొత్త వాతావరణంలో, సరైన వ్యవధి

**చిరకాల స్వప్నం నిజమయ్యే రోజు దగ్గర్లోనే వుంది!**

లేకుండా పోటీకి దిగవలసి రావడం పెద్ద సాహసం క్రింద లెక్క. అయితే మాజీ ముఖ్యమంత్రిగా, రాష్ట్ర స్థాయి నాయకుడిగా జనార్ధనరెడ్డికి ఒక ఇమేజ్; కొంత అనుచరగణం వుండడంతో ఆ కొత్తదనపు బెరకు కొంత వరకు సమసిపోయింది.

అయితే పోటీ అనుకున్నంత సులభం కాలేదు. తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు చాలా గట్టి ప్రతిఘటనే ఇచ్చాడు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నియోజక వర్గం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడంతో ఆ పార్టీ అభ్యర్థికి దేనికొరత లేకుండా పోయింది. పోలింగ్‌కు రెండు రోజుల ముందు దాదాపు 3 కోట్ల రూపాయలు చిల్ల పెంకుల వలె వెదజల్లారు. లారీల లోడ్లు చీప్‌లిక్కర్

తొరవ 11వ పేజీలో

# ప్రజల మేలుకు అంకితమైన ప్రజా సేవకులను గెలుపుతో సత్కరించిన ఓటర్లందరికీ వందనాలు!

ఒంగోలు ప్రజల
సంక్షేమానికి
ఒంగోలు పల్లెల
వికాసానికి
అంకితమై పోయిన
మాగుంట కుటుంబ
ప్రతినిధిగా



## శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారిని

గుర్తించి, గౌరవించి, ఆదరించి
ఒంగోలు పార్లమెంటు సభ్యుడిగా
గెలుపు సంతరించి పెట్టిన ఓటర్లందరికీ
నా వినయ పూర్వక వందనాలు
పిన్నవయస్సులోనే పెద్ద పదవీ సత్కారం పొందిన
నా మిత్రులు, సోదర సమానులు శ్రీనివాసులు రెడ్డి గారికి
నా స్నేహాభినందనలు.

కొండ్లపూడి నరసారెడ్డి — కొండ్లపూడి సుధాకర రెడ్డి

**KENCES FOUNDAITON PVT. LTD.,**

MADRAS



ఒంగోలు ఎమ్పీగా గెల్చిన
నా సోదర సమానుడు
**మాగుంట శ్రీనివాసులురెడ్డి** గారికి
నా మనః పూర్వక అభినందనలు

పదిమంది మిమ్మల్ని మెచ్చాలి
పదుగురి మేలే మీ ఆశయం కావాలి
ప్రజాసేవకు పరిపూర్ణంగా అంకితం కావాలి
రాబోయే తరాలకు మార్గదర్శకం కావాలి
మీ ఖ్యాతి అఖండమై వెలుగొందాలి
చరిత్రలో మీ పేరు చిరస్థాయిగా నిలవాలి

**... కె. ధనుంజయ రెడ్డి**, కోట

# ప్రజల మనిషికి పదవీ పట్టాభిషేకం
# ప్రజల గుండెల్లో పెల్లుబికే హర్షాతిరేకం



కష్టాలెన్ని వచ్చినా కలత చెందని గుండె నిబ్బరం
వత్తిడులెన్ని వచ్చినా కదలికన్నదిలేని పార్టీ విధేయత
పరాజయాలెన్ని ఎదురైనా అలుపన్నది ఎరుగని పట్టుదలతో
పదవిలో వున్నా లేకున్నా ప్రజల మనిషిగా మెలగే

# శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి

బాపట్ల పార్లమెంటు సభ్యుడిగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన శుభసందర్భంలో
నా హృదయ పూర్వక అభినందన సుమాంజలులు. ప్రజల మనిషికి జరిగిన ఈ పదవీ పట్టాభిషేకం
ప్రజలందరిలోనూ హర్షాతిరేకం పెల్లుబికిస్తుందని నా విశ్వాసం!

**కొడవలూరు ధనుంజయ రెడ్డి**

**కోట**





నిరాడంబరుడు - నిత్య కృషీవలుడు నెల్లూరు జిల్లా గర్వించ
దగిన ప్రజా నాయకుడు - మాకు ఎంతో ఆత్మీయులు,
మమ్మల్ని ఎంతగానో అభిమానించే ఆప్తులు

## శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి

బాపట్ల పార్లమెంటు నియోజక వర్గం నుండి
అత్యధిక మెజారిటీతో గెలుపొందడం మాకు
ఏనుగెక్కినంత సంబరం కలిగిస్తుంది;
ఆయన రాజకీయ జీవితం మరింత ఉజ్వలంగా
కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాము.



**చేవూరు దేవకుమార్ రెడ్డి**
పి సి సి సంయుక్త కార్యదర్శి

ప్రజల మనిషిగా, పనిచేసే ఎమ్పీగా పేరొందిన

## శ్రీమతి పనబాక లక్ష్మి

నెల్లూరు పార్లమెంటు స్థానం నుంచి మరొకపర్యాయం
అఖండ విజయం సాధించిన శుభసందర్భంలో
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
ఆమె విజయానికి కృషి చేసిన నాయకులకు,
కార్యకర్తలకు మా హృదయ పూర్వక కృతజ్ఞతలు!



**పి. సునీల్ కుమార్ రెడ్డి**
రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు

# అభినందనలు



నమ్మిన పార్టీకి విధేయత, వడిదుడుకు
లెదురైనా తొణకని నిలకడ, నిబ్బరం,
నిజాయితీ గల చురుకైన రాష్ట్ర నాయకులు

## శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి

బాపట్ల పార్లమెంటు సభ్యుడిగా
అఖండ విజయం సాధించిన శుభసందర్భంలో
మా హృదయ పూర్వక అభినందనలు.

**హోటల్ సూర్య ఇంటర్నేషనల్**
**ఎస్.వి.ఎస్. డెంటల్ హాస్పిటల్**
**ఎస్.వి.ఎస్. ఫైనాన్స్ కార్పొరేషన్**
**వి.బి.ఆర్. రెసిడెన్షియల్ స్కూలు**
**ప్రొ|| ఊటుకూరు బ్రహ్మారెడ్డి**

# జనం గుండెలే మీ గూడుగా



పేద జనం పిలిస్తే పలికే
సేవకుడిగా
ఆర్తలోకం పలవరించే
ఆపద్బాంధవుడిగా
జనం గుండెల్లో గూడుకట్టు
కోవాలని ....

**మాగుంట ఇంటి పేరు**
**ఎమ్పీగా మీ పనితీరుతో**
**ఇంటింటా మార్మోగాలని ....**

ఆంధ్రావనిలో ఎదురన్నదేలేని నేతగా
ఇంద్రప్రస్తంలో సాటి కన్పించని మేటిగా
పైపైకి ఎదగాలని

మా అందరి అభిలాష
ఎమ్పీగా గెల్చిన ఈ సందర్భంలో
అందుకోండి మా శుభాకాంక్షలు

**... ఎస్. మధుసూదనరెడ్డి**
**... కె. సూర్యనారాయణ రెడ్డి**
**శ్రీ కనకదుర్గా ఆక్వా ఫీడ్స్**
నెల్లూరు

# ముద్దు చేయూతే చింత తీర్చింది!

తిరుపతిలోనూ 'జమీన్‌రైతు' అంచనాయే నిజమైంది! కాంగ్రెస్ అభ్యర్థి చింతామోహన్ 9335 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఆకాశం బ్రద్దలు చేసైనా సరే - చింతా మోహన్ ఢిల్లీకి వెళ్లకుండా ఆపాలని వ్యర్థ ప్రయత్నం చేసినవారే బోల్తా పడ్డారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఓట్ల తీరు మార్చగల్గిన శక్తి ఎవరికీ వుండదు. ఆ నిజం రాజకీయ వాదులకు బోధ పడనందువల్లనే ఈ భంగపాట్లు. మన ఓటర్లు అభ్యర్థిని చూడడం ఎప్పుడో మానేశారు. అభ్యర్థి వ్యక్తిగత లక్షణాల ఆధారంగా పడే ఓట్ల శాతం ఒకటి రెండు శాతం మించడం లేదు. నాయకులలో అభ్యర్థి పట్ల అభిమాన, విద్వేషాలు వుంటాయికాని; సామాన్య ఓటరుకు అవి అంటడం లేదు. వారు చూసేది కేవలం పార్టీలను మాత్రమే. రాష్ట్ర, దేశ స్థాయి నాయకత్వం ఆధారంగా తమ ఓటు నిర్ణయం చేస్తున్నారు వారు. నంద్యాల, చిత్తూరులలో తెలుగుదేశం జరిపించిన రిగ్గింగ్ వలె ఒకరే కూర్చుని సామూహికంగా ఓట్లు గుద్దితే తప్ప ఫలితం ఓటర్ల మనోభిప్రాయానికి వ్యతిరేకంగా రాదు. తిరుపతిలోనూ అదే జరిగింది.

వెంకటగిరి, సూళ్లూరుపేట, తిరుపతి, శ్రీకాళహస్తి నియోజక వర్గాలు నాలుగింటిలోనూ కాంగ్రెస్ తెలుగు దేశం నేతలు ఒకటైపోయినా గెలువగలగడం చింతా మోహన్ అదృష్టం. ఈ ఎన్నికంతా ఏటికి ఎదురీతే ఆయనకు. ఢిల్లీలో పలుకుబడి, చేతినిండా డబ్బు వుంటే చాలు -ప్రజలతో సంబంధాలు, పార్టీ పట్ల విధేయత, కార్యకర్తలతో సాన్నిహిత్యం వంటివేవీ అవసరం లేదు పదవులు పొందడానికని నిరూపించాడు చింతా మోహన్. ఐదేళ్లపాటు గ్రామాలలో సమస్యలు తమ నెత్తిన వేసుకొని; పోలీస్ స్టేషన్ల చుట్టూ, ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ తిరిగి; అదే జీవితంగా గడిపి; పార్టీ ఉనికి కాపాడేవారు ఉత్త భద్రయ్యలై పోయారు; ఢిల్లీ నుంచి నామినేషన్ వేసిన రోజు విచ్చేసేవారు పదవులు మూటగట్టుక పోగల్గు ఉన్నారు. కాంగ్రెస్ రాజకీయ ప్రత్యేకత అది.

> **బిజెపికి ఓట్లు పెరగడం కాంగ్రెస్ అదృష్టం; చదలవాడ, నెలవలల విద్రోహ శ్రమ వ్యర్థమైంది; చింతా మోహన్ తీరు ఇప్పుడైనా మారుతుందా!**

మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం చాలా దురదృష్ట వంతుడు. బంగారం వంటి బ్యాంకు వుద్యోగం వదులుకొని రాజకీయాలలోకి వచ్చాడు; ఏడాదిన్నర స్వల్ప వ్యవధిలోనే అదెంత పెద్ద పొరపాటో అర్థమైంది. కాని అప్పటికే చేతులు కాలిపోయాయి. సుబ్రహ్మణ్యమే కనుక కాంగ్రెస్ అభ్యర్థి అయివుంటే ఈ ఎన్నికలలో 50 వేల నుంచి లక్ష మెజారిటీ వచ్చి వుండేది. అంత ప్రబలంగా వుండింది కాంగ్రెస్ అనుకూలత. బ్యాడ్‌లక్ పాపం!

చింతామోహన్‌ది మాత్రం ప్యూర్ లక్! ముద్దు కృష్ణమనాయుడు చివరి నిముషంలో కాంగ్రెస్‌ను బలపరచడం ఆయన అదృష్టం. బద్ధ శత్రువులైన ముద్దు, చెంగారెడ్డిలు కలవడంతో నగరి, పుత్తూరులలో 33 వేల ఓట్లు అధిక్యత వచ్చింది; వెంకటగిరి, శ్రీకాళహస్తిల మైనస్‌ను (38వేల ఓట్లు) అది పూడ్చింది. లేకుంటే అడ్రస్ కూడా దొరికి వుండేవాడు కాదు.

కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటీ (18533) వచ్చింది. పుత్తూరులోనే! అది కేవలం ముద్దు కష్ట ఫలితం. తర్వాత స్థానం తిరుపతిది; 16440 ఓట్లు. తిరుపతిలో గత ఎన్నికల కంటే కాంగ్రెస్‌కు మెజారిటీ తగ్గడం గమనార్హం. తెలుగుదేశం అభ్యర్థి స్థానికుడు కావడం, సినిమా గ్లామర్ వుండడం అందుకు కారణం కావచ్చు. అప్పటికీ మబ్బురామిరెడ్డి చింతామోహన్ పట్ల తనకు వున్నఅసంతృప్తి ప్రక్కన పెట్టి పనిచేశాడు కాబట్టి ఈ మాత్రం ఆధిక్యత వచ్చింది. లేకుంటే గోవిందే!

సత్యవేడులో గత ఎన్నికల్లో తెలుగుదేశానికి రెండువేల మెజారిటీ వుండింది; దాన్ని కాంగ్రెస్‌కు 5వేల ఆధిక్యతగా మార్చాడు ముద్దు కృష్ణమనాయుడు. ఆయన లేకుండా వుండి వుంటే ఆ నియోజక వర్గంలో కాంగ్రెస్‌కు మనిషే దొరికేవాడు కాదు. నగిరిలోనూ కాంగ్రెస్‌కు 9వేల మెజారిటీ వచ్చింది.

## తిరుపతి ఓట్ల వివరాలు

| నియోజక వర్గం | కాంగ్రెస్ | తెలుగుదేశం | బిజెపి | మెజారిటీ |
|---|---|---|---|---|
| తిరుపతి | 55740 | 39300 | 35637 | 16440 (కాం) |
| శ్రీకాళహస్తి | 37007 | 54763 | 18469 | 17756 (తె.దే) |
| సత్యవేడు | 40537 | 35485 | 23629 | 5052 (కాం) |
| నగరి | 49529 | 40306 | 22634 | 9223 (కాం) |
| పుత్తూరు | 43755 | 25222 | 28047 | 18533 (కాం) |
| సూళ్లూరుపేట | 39329 | 39857 | 21399 | 528 (తె.దే) |
| వెంకటగిరి | 22995 | 44024 | 28942 | 21029 (తె.దే) |
| మొత్తం ఓట్లు: | 288892 | 278957 | 178775 | 9935 (కాం) |

శ్రీకాళహస్తిలో తెలుగుదేశం మెజారిటీ ముందుగా వూహించిందే. గతఎన్నికల్లోనూ ఇక్కడ సైకిల్‌కు 9వేల మిగులు వుండింది; చదలవాడ ప్రమేయం వల్ల కాంగ్రెస్ కార్యకర్తలు సహకరించడంతో దాన్ని దాదాపు 18వేలకు పెంచుకున్నాడు మంత్రి గోపాలకృష్ణారెడ్డి. చంద్రబాబు దగ్గర ఆయనకు మంచి మార్కులు పడతాయి.

వెంకటగిరిలో గతంలో కాంగ్రెస్‌కు 10వేల మెజారిటీ వస్తే ఇప్పుడు 21వేల లోటు ఏర్పడింది చింతామోహన్‌కు. ఈ నియోజక వర్గంలో ఒక్క గ్రామంలో, ఒక్క కాంగ్రెస్ నేత, కార్యకర్త కూడా చింతామోహన్‌కు చేయి అందివ్వలేదు. వారిలో ఆయన పట్ల అంత కక్ష వుండింది! 1985 నుంచి 96 వరకు ఎమ్మెల్యేగా వుండినా వారినెప్పుడూ పట్టించు కోలేదు. 1996 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి కృషి చేశాడు. ఆ గత పాపాలు చాలవన్నట్లు, ఇప్పుడు కూడా బాపట్లలో జనార్దనరెడ్డిని ఓడించడానికి బిఎస్‌పి తరఫున ఒక అభ్యర్థిని నిలబెట్టాడన్న ప్రచారం బాగా జరగడంతో కాంగ్రెస్ ఓటర్లు కూడా ఆయన పట్ల ద్వేషం పెంచు కున్నారు. అందువల్ల ఇక్కడ కాంగ్రెస్ 3వ స్థానంలోకి వెళ్లి, బిజెపి సెకండ్ ప్లేస్ సాధించింది. కొందరు కాంగ్రెస్ నేతలు, ఓటర్లు తెలుగుదేశానికి ఓటు వేయలేక బిజెపికి గుద్దడంతో చింతా మోహన్ బ్రతికి బయట పడ్డాడు. వారూ సైకిల్‌కి ఓటేసి వుంటే ఆ ఆధిక్యత మొత్తం గెలుపును గండికొట్టి వుండేది. ఈ అనుభవంతోనైనా చింతామోహన్ తన రాజకీయ వైఖరిలో మార్పు తెచ్చుకొంటే బాగుంటుంది. మార్చుకోకుంటే నష్టమేమిటి, ఇప్పుడు గెలవలేదా అంటారా - మీ ఇష్టం!

సూళ్లూరుపేటలో పసల పెంచలయ్య కష్టం ఫలించక పోవడం విస్మయం గొల్పే పరిణామం. చింతామోహన్ అంటే ఆయనకూ కష్టమే; కానీ దాన్ని మర్చిపోయి పనిచేశాడు. వాతావరణం చాలా బాగా కన్పించింది. కాని గతంలో 10వేల మెజారిటీ వస్తే ఇప్పుడు 500 ఓట్లు మైనస్ అయ్యాయి. చదలవాడ, నెలవల సుబ్రహ్మణ్యంల ప్రభావం అది. వారిద్దరూ నాయుడుపేట ప్రాంతాలలో కాంగ్రెస్ ఓట్లకు బాగా గండి కొట్టారు. ఈ కాంగ్రెస్ కలహాలను మంత్రి

తరువ 11వ పేజీలో


# కృతజ్ఞతాభావంతో ప్రణమిల్లుతున్నాను
# కృషిలో లోపం రానివ్వనని ప్రమాణం చేస్తున్నాను!



నాపై అచంచల విశ్వాసంతో తమ ప్రతినిధిగా పార్లమెంట్‌కు నన్ను పంపిన చైతన్యవంతులైన నెల్లూరు ప్రజలకు శతకోటి వందనాలు. ఐదేళ్లకొకసారి కన్పించే నాయకురాలిని కానని, ఐదేళ్లూ మీతోపాటు వుండే సేవకురాలినని మరొకసారి సవినయంగా మనవి చేసుకొంటున్నాను. నెల్లూరు నియోజక వర్గ అభివృద్ధికి నా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, నా విద్యుక్త ధర్మ నిర్వహణలో నెల్లూరు ప్రజ సదా గర్వపడేలా ప్రవర్తిస్తానని వినమ్రంగా విన్నవించు కొంటున్నాను.

నా గెలుపును తమ గెలుపుగా భావించి అహోరాత్రులూ కష్టించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎందరెందరో! వారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

మీ సేవకురాలు

**పనబాక లక్ష్మి** నెల్లూరు పార్లమెంటు సభ్యురాలు

# మరింత ఎదగాలని మా అందరి ఆకాంక్ష!



మా మంచికోరే మనసున్న మిత్రులు
జనం మేలు కాంక్షించే ఆర్ద్ర హృదయులు
పట్టిన పట్టు వదలని విక్రమార్కులు
తలపెట్టిన పని సాధించే దీక్షాపరులు
సిరులెన్నివున్నా భేషజంలేని నిరాడంబరులు
మాగుంట కుటుంబ ప్రతిష్ఠను
పదిలంగా పరిరక్షించగల కార్యశూరులు

## మాగుంట శ్రీనివాసులురెడ్డి గారు

ఒంగోలు ఎంపీగా గెలవడం
మాకందరికీ ఎంతో సంతోషదాయకం

జీవితోన్నతికి ఇది ప్రథమ సోపానం కావాలని
జనంతో మరింతగా అనుబంధం పెంచుకోవాలని
మా ఆకాంక్ష; మా ఆశ; మా అభిలాష.

... సి.వి. రెడ్డి

రామలింగాపురం, నెల్లూరు



కాంగ్రెస్ విజయోత్సవ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మీ పనబాక లక్ష్మి, వేదికపై ఆనం రామనారాయణరెడ్డి, అంకయ్య గౌడ్, గౌస్‌మొహిద్దీన్ వున్నారు.

# నవ్వించే బ్రహ్మానందం ఏడుపు ముఖం పెట్టాడు!

కాచిన చెట్లకే రాళ్ళ దెబ్బలు తగులుతాయి. క్షణం తీరిక లేకుండా ఎంతో బిజీగా వున్న హాస్యనటుడు బ్రహ్మానందంపై తోటి హాస్య నటులు ధ్వజ మెత్తారు. కొంతకాలం క్రితం బ్రహ్మానందం పేరిట ఒక ట్రస్టు ఏర్పాటైంది. దాని కోసం హాస్య కళాకారులందరితో ప్రదర్శనలు నిర్వహించి నిధులు సేకరించారు. అవి బ్రహ్మానందం తన దగ్గరే పెట్టుకున్నారు. అందులో నుంచి 22 మంది పేద కళాకారులకు కొంత ధనసాయం చేశానన్నారే గాని ఆ 22 మంది పేర్లు వెల్లడించక పోవడం - తోటి హాస్యనటులకు ఆగ్రహం తెప్పించింది. ట్రస్ట్ గురించి ఏమి అడిగినా బ్రహ్మానందం నిర్లక్ష్యంగా జవాబు లిస్తూంటే, మిగతా నటులు ఎంత వరకు సహనం వహిస్తారు? పైగా బ్రహ్మానందం ఇటీవల కాస్త దురుసుగా ప్రవర్తిస్తున్నాడట. సమగ్రమైన వివరణ ఇవ్వాలని, అందరితో కలసికట్టుగా ఉండాలని కోరుతూ తతిమా హాస్య నటులందరూ కలిసి బ్రహ్మానందానికి ఒక లేఖ పంపించారు. ఒక్కసారిగా ఇంత మంది తిరగబడితే ఎట్లా ఎదుర్కోవాలో అర్థంకాక అంతర్మథనంలో పడి పోయాడు బ్రహ్మానందం.

### ఉగాదికి పవిత్ర ప్రేమ

హీరో కేరెక్టర్ అరణ్యం నుండి ప్రారంభమై, గాడ్ ఫాదర్‌గా, ఆపద్బాంధవుడుగా పరిణమిస్తుంది. ఈ మూడు దశలలో చిత్రం సాగుతుంది. సిటీకి వెళ్లిన తర్వాత హీరో ఆటో డ్రైవర్‌గా మారుతాడు. అక్కడ కూడా కొన్ని సమస్యలను ఎదుర్కో వలసి వస్తుంది. నాయిక లైలా డాక్టర్, అన్నారు ముత్యాల సుబ్బయ్య. ఈయన దర్శకత్వంలో తయారవుతున్న "పవిత్ర ప్రేమ" చిత్రంలో బాలకృష్ణ సరసన లైలా, రోహిణి నాయికలు. సుధాకర్, ఆలీ, కోట శ్రీనివాస రావు, వేలు, నర్రా, రాజారవీంద్ర, మల్లికార్జున రావు, చిట్టిబాబు, పి.జె. శర్మ, అన్నపూర్ణ, సుమ పాల్గొన్నారు. మాటలు సాయినాథ్, సంగీతం కోటి.

# రాజకీయాల కంటే సినిమాలే మేలు!

ఇటీవల రాజకీయ పరిస్థితులు పరిశీలిస్తుంటే, నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశించ డానికి దాసరికి ఉత్సాహం కల్గడం లేదట. ఆయనెప్పుడూ సినిమా రంగానికే అంకితం కావాలని, రాజకీయాలకు దూరంగా ఉండాలని హితులు, సన్నిహితులు కోరుకుంటున్నారు. "అటా? ఇటా?" అనే సందిగ్ధంలో పడ్డారు దాసరి. ఈయన దర్శకత్వంలో ఈయన కొడుకు అరుణ్

## దాసరిలో అంతర్మథనం

కుమార్ హీరోగా నటిస్తున్న "గ్రీకు వీరుడు" చిత్రం తుది మెరుగులు దిద్దుకొంటూంది. పూజాబత్రా నాయిక. సత్యనారాయణ, చలపతి రావు, రఘునాథ రెడ్డి, మాగంటి సుధాకర్, వేలు, జనార్ధన్, రవి, రామిరెడ్డి, నర్రా, బాబూ మోహన్, ఎవిఎస్, అశోక్ కుమార్, ఉత్తేజ్, అనంత్, వేణుమాధవ్, గణేష్, ముక్కు నరసింగ రావు, సంతోష్, కళ్యాణ్, దొరై పాత్రధారులు. సంగీతం దేవా.

### అమితాబ్ కొడుకు నటించే చిత్రం

మా అబ్బాయిని సినిమాలలో ప్రవేశపెట్టారా? అని గతంలో ఇద్దరు ముగ్గురు ముంబాయి పాత్రికేయులు అడిగితే, నేను అఘోరిస్తున్నది చాలదూ! మా వంశంలో నుంచి మరొకడు ఎందుకు? అని అమితాబ్ బచన్ అంటుండే వాడు. కాని ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. "ఇండియా టుడే" అనే తమిళ చిత్రం హిందీలో తయారవు తూంది. అందులో హీరోగా అమితాబ్ పుత్రుడు నటిస్తాడు. అమితాబ్ కూడా ఆ చిత్రంలో ఒక ముఖ్య భూమిక నిర్వహిస్తాడు.

### వైభవం

హీరో ఆంజనేయ స్వామి భక్తుడు. పెళ్ళవకుండానే ఇద్దరు బిడ్డలకు తండ్రి. మాస్ కేరెక్టర్‌ను కృష్ణ చేస్తున్నారు - అన్నారు ఎ. మోహన్ గాంధీ. ఈయన దర్శకత్వం వహించే "వైభవం" చిత్రంలో యమున, సుధ, గిరీష్ కర్నాడ్, శ్రీహరి, ఆలీ, తనికెళ్ళ భరణి ప్రభృతులు పాల్గొంటున్నారు. సంగీతం ఎస్.ఎ రాజ్‌కుమార్.

### నిధి

అడ్వెంచరస్ చిత్రం, అన్నారు ఎస్‌విఎస్ వరప్రసాద్. ఈయన దర్శకత్వం వహిస్తున్న 'నిధి" చిత్రంలో శ్రీకాంత్, సాక్షి శివానంద్, ఆలీ, ఉదయ్, గిరిబాబు, బోసు, తనికెళ్ళ భరణి, బ్రహ్మానందం, బాబూ మోహన్, చలపతి రావు, మల్లికార్జున రావు నటవర్గం. మాటలు పృధ్వితేజ, సంగీతం సందీప్ చౌతా.

### హీరోగా భారతీరాజా- కొడుకు

కులమతాల ప్రసక్తిలేని ప్రేమకథ. ఇది వరకు ఎందరో నటీనటులను పరిచయం

తరువా 6 వ పేజీలో

# కొడుకులు : సందేశం, వినోదం కలగలిపిన కాలక్షేపం!

## చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

ఇలాంటి కొడుకులు ఎవ్వరికీ ఉండ కూడదు అని తల్లిదండ్రులు బాధపడే రీతిలో కొందరు కొడుకులు దుర్మార్గంగా ప్రవర్తిస్తూ తల్లిదండ్రుల జీవితాలను నరకం చేస్తుంటారు. ఇటువంటి కొడుకులు మాకు ఉంటే ఎంతో బాగుండును అని తల్లిదండ్రులు ఆశపడేట్టు మంచి ప్రవర్తనతో మరి కొందరు కొడుకులు నడుచుకుంటూ, తల్లిదండ్రుల పట్ల మమతాను రాగాలతో వ్యవహరిస్తుంటారు. ఈ రెండు విభిన్న రీతులకు చెందిన కొడుకులు, విజయ బాపినీడు ప్రొడక్షన్స్ పతాకం రూపొందించిన "కొడుకులు" చిత్రంలో కనిపిస్తారు.

స్వార్థపరులైన కొడుకుల ప్రవర్తనతో వృద్ధాప్యంలో ఎంతో మంది తల్లిదండ్రుల జీవితాలు హృదయ విదారక మవుతున్నాయి. తండ్రుల ఆస్తిపాస్తుల మీదే ఆశలు పెంచుకున్న కొడుకులు ఆస్తుల పంపకానికి సిద్ధమవు తున్నారు. తండ్రులను అంత మొందించేందుకు కూడా వెనుదియ్యటం లేదు. బాగా డబ్బున్న తల్లిదండ్రులు సైతం వృద్ధాప్యంలో కొడుకుల నిరాదరణకు గురై, వృద్ధుల ఆశ్రమాలలో తలదాచు కుంటున్నారు. ఇలాంటి కొడుకులు తల్లిదండ్రుల పాలిట శత్రువులని వేరే చెప్పనవసరం లేదు. ఎక్కడో ఒక్క శాతం తల్లిదండ్రులకు మిత్రుల్లా ప్రవర్తించే కొడుకులూ లేకపోలేదు. ఒక విధంగా కన్న కొడుకుల కంటే పెంపుడు కొడుకులు ఎంతో మేలని పిస్తుంది. ఈ అంశాలన్నీ "కొడుకులు" చిత్రంలో చోటు చేసు కున్నాయి.

పసిపాపలకు చందమామ కథలు చెప్తూ గోరు ముద్దలు తినిపించిన తల్లి ప్రేమను, లాలిపాట పాడుతూ జోకొట్టిన మాతృమూర్తి మమతను, కొడుకులు, కూతుళ్ల భవిష్యత్తును ఉజ్వలంగా ప్రకాశింప చేయాలని శ్రమించే తండ్రి అనురాగ ఆప్యాయతలను ఏ క్షణంలో నూ మరువకూడదని చెప్తూ, తల్లిదండ్రులు, కొడుకుల మధ్య వుండ వలసిన విలువలను రాగ బంధాన్ని, రక్త సంబంధాన్ని గురించి కనువిప్పు కలిగేట్టు చిత్రంలో విశదీకరించ బడింది.

తరువా 6 వ పేజీలో




శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సే ధ్యేయంగా, పదవిలో వున్నా లేకున్నా ప్రజా సేవకు అంకితమైన కార్యదీక్షాదక్షుడు

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి

బాపట్ల నియోజకవర్గం పార్లమెంటు సభ్యుడుగా అత్యధిక మెజారిటీతో ఎన్నికైన శుభసందర్భంలో నా హృదయ పూర్వక శుభాకాంక్షలు.

సామంతు గోపాలరెడ్డి, నెల్లూరు



రాజకీయ రంగంలో మేరు నగధీరుడవై
రాణకెక్కిన మీ ప్రతిభ చూసి గర్విస్తున్నాను
పల్లె మొదలు ఢిల్లీదాకా మీ ప్రతిభాపాటవాలు
మార్మోగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను.

**ఆదాల రాఘవరెడ్డి** - హైదరాబాదు

# శుభాకాంక్షలు



అసామాన్యమైన రాజకీయ చతురత
అనుపమానమైన సేవా జీవితం
అలుపన్నది ఎరుగని పోరాట పటిమ
అరుదైన పరిపాలనా దక్షత
ఆభరణాలుగా గల్గిన అరుదైన
నాయకుడు

## శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి

బాపట్ల పార్లమెంటు సభ్యునిగా
అఖండ విజయం సాధించడం
రాష్ట్రంలో కాంగ్రెస్ పునరుజ్జీవనానికి
నాందీ ప్రస్తావనం కావాలని;
కాంగ్రెస్ ఔన్నత్యంతో ఆయన
రాజకీయ జీవితమూ అనూహిత
ఎత్తులకు ఎదగాలని ఆశిస్తున్నాను;
ఆకాంక్షిస్తున్నాను; అభినందిస్తున్నాను;
ఆనందం వ్యక్తం చేస్తున్నాను.

**వాకాటి నారాయణ రెడ్డి – హైదరాబాదు**

# నా విజయానికి కారకులైన వారందరికీ వినయ పూర్వక వందనాలు!



నా విజయానికి సహకరించి
నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన
ఒంగోలు పార్లమెంటు ఓటరు మహాశయులకు;
నా విజయం కోసం అహరహం శ్రమించిన
కార్యకర్తలకు; ఎన్ని ఆటంకాలెదురైనా
చలించకుండా, ఎన్ని బెదరింపులు,
ఒత్తిడులు వచ్చినా వెరపు లేకుండా
నాకు అండగా నిలబడి, మాగుంట
కుటుంబం పట్ల అభిమానం ప్రదర్శించిన
సన్నిహితులు, సహచరులకు; పార్టీ పట్ల
విధేయతతో, చిత్తశుద్ధితో తమ
ప్రాణాలకు తెగించి మరీ ఎన్నికల
పోరాటం సల్పిన కాంగ్రెస్ నాయకులకు
నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

**ఒంగోలు ప్రజల సంక్షేమానికి
మాగుంట కుటుంబం
చేస్తున్న కృషి మీ కందరికీ తెలుసు
ఆ మంచిని అట్నే కొనసాగిస్తానని
అంతకంటే మిన్నగా సేవ
చేసేందుకు యత్నిస్తానని
సవినయంగా మనవి చేస్తున్నాను.**

... మాగుంట శ్రీనివాసులురెడ్డి
ఒంగోలు పార్లమెంటు సభ్యుడు